JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజ్‌గిరి । మంగళవారం 28-04-2026
Medchal - Malkajgiri । Tuesday 28-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 331
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 331 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com





# మరో భారీ అగ్ని ప్రమాదం
## అంబర్‌పేట్ మహీంద్రా షోరూంలో మంటలు

హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అంబర్‌పేట్‌లో ఉన్న మహీంద్రా షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు రంగంలోకి దిగి మంటలు ఆర్పేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకుంది. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నగరంలో అగ్ని ప్రమాదాలు నగరవాసులను బెంబేలెత్తిస్తుండగా.. ఇవాళ మరో ఘోర ప్రమాదం జరిగింది. అంబర్‌పేట్ పరిధిలోని చే నెంబర్ జంక్షన్ వద్ద ఉన్న మహీంద్రా షోరూమ్‌లో మధ్యాహ్నం పూట ఒక్కసారిగా మంటలు భారీ ఎత్తున చెలరేగాయి. దీంతో షోరూంలో ఉన్న సిబ్బందితోపాటు.. స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురై.. అక్కడి నుంచి దూరంగా పారిపోయారు. మంటలు వేగంగా వ్యాపించడంతో.. మహీంద్రా షోరూమ్ నుంచి మంటలు భారీ ఎత్తున ఎగిసిపడటంతో పాటు ఆ ప్రాంతం మొత్తం దట్టంగా పొగ కమ్ముకుంది.

2 లో

# తొలి దశలోనే 110 సీట్లు గెలిచేశాం

- బెంగాల్ ఎన్నికల విజయంపై అమిత్ షా ధీమా
- గుండా రాజ్‌కు చరమగీతం..!
- రెండో దశలోనూ క్లీన్ స్వీప్ చేస్తామని స్పష్టం
- పశువుల అక్రమ రవాణాపై 'స్పెషల్ స్క్వాడ్'



**జయభేరి, బెంగాల్ :**

బెంగాల్ మొదటి దశ పోలింగ్‌లోనే మా విజయం ఖాయమైపోయిందని.. మమతా బెనర్జీ సర్కార్ పతనం మొదలైందంటూ కేంద్ర హోం మంత్రి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. తాము మొదటి దశలోనే 110 సీట్లు సాధించామని.. రెండో దశలోనూ క్లీన్ స్వీపింగ్ చేస్తామని స్పష్టం చేశారు. వర్షం లోనూ తగ్గని జోరుతో.. మహిళలకు ఉచిత ప్రయాణం, నిరుద్యోగులకు భృతి అంటూ షా కురిపించిన వరాల జల్లు ఓటర్లను ఏ మేరకు ఆకట్టుకుంటుందో.. పశ్చిం బెంగాల్ ఎన్నికల్లో ఎవరు విజయం సాధిస్తారో తెలియాలంటే ఇంకా కొంత కాలం ఆగాల్సిందే. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల పోరు క్లైమాక్స్‌కు చేరుకుంది. మొదటి దశ పోలింగ్ ముగిసిన నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు బెంగాల్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఆదివారం నదియా జిల్లాలోని తెహట్టాలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ..

...మిగతాది 2 లో



# తెలంగాణ భవన్‌లో కేసీఆర్ రణగర్జన

తెలంగాణ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చేసి, ఒక జాతి ఆకాంక్షను గమ్యానికి చేర్చిన అజేయ శక్తి.. భారత రాష్ట్ర సమితి. 2001 ఏప్రిల్ 27న 'జలదృశ్యం' వేదికగా ఒక చిన్న మొలకగా ప్రారంభమైన ఈ ప్రయాణం, నేడు పాతికేళ్ల మైలురాయిని అధిగమించి మహోజ్వల విప్లవంగా నిలిచింది. పాలకుల ఎత్తుగడలు, రాజకీయ కుతంత్రాలను చిత్తు చేస్తూ కేసీఆర్ నాయకత్వంలో సాగిన ఈ 'లాంగ్ మార్చ్' ఇప్పుడు రజతోత్సవ సంబరాలతో కొత్త ఉత్తేజాన్ని సంతరించుకుంది.

- నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా..
- సింహగర్జనతో మొదలైన సమర శంఖం
- పోరాటమే కాదు.. పాలనలోనూ మేటి

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 27 :**

నాడు ఉమ్మడి పాలనలో తెలంగాణ పడుతున్న గోసను చూసి చలించిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, తన పదవికి రాజీనామా చేసి కరీంనగర్ 'సింహగర్జన' వేదికగా స్వరాష్ట్ర పోరాటాన్ని ప్రారంభించారు. "పుబ్బలో పుట్టి మఖలో మాయమవుతుంది" అని హేళన చేసిన నాటి పాలకుల కళ్లు తెరిపిస్తూ,

...మిగతాది 2 లో


# బీఆర్ఎస్ శవం
## రేవంత్ హాట్ కామెంట్స్



**జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 27 :**

తెలంగాణ రాజకీయాల్లో బీఆర్ఎస్ పార్టీ చాప్టర్ ముగిసిపోయిందని, ఆ పార్టీకి ఇక భవిష్యత్తు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సందర్భంలో కీలక వ్యాఖ్యలు చేశారు. చనిపోయిన శవానికి ఎంత అలంకరణ చేసినా అది తిరిగి లేచి వస్తుందా? బీఆర్ఎస్ పరిస్థితి కూడా ఇప్పుడు అలాగే ఉందని తేల్చారు. కవిత పెట్టిన పార్టీపైనా స్పందించారు. కొత్త పార్టీల గురించి ఆలోచించేకంటే, ఉన్న పార్టీయే ఉంటుందో ఊడుతుందో చూసుకోవాలని ఎద్దేవా చేశారు. ప్రజలు ఎంతో ఆకాంక్షతో అధికారం ఇస్తే, కేసీఆర్

...మిగతాది 2 లో




# నిలువ నీడలేని సహకార బ్యాంక్
## "సుర్రు మంటున్న సూర్యుడు

**జయభేరి, చిగురుమామిడి :**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం, చిగురుమామిడి మండల కేంద్రంలో, ఒకటి యూనియన్ బ్యాంక్, మరొకటి సహకార కేంద్ర బ్యాంక్, సహకార కేంద్ర బ్యాంక్ రైతుల బ్యాంక్ అని ఎక్కువగా అనుకుంటారు. అలాంటి బ్యాంకు ఎదుట చెట్ల నీడ లేకపోవడంతో, బ్యాంకుకు 20 నిమిషాల ముందు వచ్చే ఖాతాదారులను లోనికి రానివ్వకపోవడంతో, ఎండలోనే నిలిచి ఉండవలసి వస్తుందని పలువురు ఖాతాదారులు రైతులు ఆరోపిస్తున్నారు. ఉదయం 8 గంటలకే సుర్రుమని కాలుతున్న ఎండ కు, ప్రజలు అల్లాడుతున్న క్రమంలో అవసరత నిమిత్తం కేడీసీసీ బ్యాంకుకు,వచ్చేసరికి, ఉదయం 10:30 కానిదే బ్యాంకు లోనికి అనుమతి ఇవ్వని బ్యాంక్ అధికారులు, ఎండలు మండిపోవడంతో ఎక్కడ ఉండాలో తెలియక సతమతమవుతున్న ఖాతాదారులు, బ్యాంకు ప్రారంభమై 15 సంవత్సరాలు గడుస్తున్న, బ్యాంక్ ఎదుట ఒక్క చెట్టు కూడా పెచ్చక పోవడం విచిత్రంగా ఉందని, ఖాతాదారులు అనుకుంటున్నారు. చెట్లు,లేకపోవడంతో, ఎండలో ఉండవలసి వస్తుందని, బ్యాంకు సమయము కానిది, లోనికి వెళ్లిన ఖాతాదారులు, బ్యాంకు అధికారులు తమ తమ పనుల్లో నిమగ్నమై, డెబిట్, క్రెడిట్ లెక్కలు, చూసుకున్న తర్వాతే, ఖాతాదారులకు సేవలు అందిస్తారు. సమయము కానిదే ఖాతాదారుల లోనికి వస్తే, బ్యాంక్ అధికారుల,పనులకు భంగం కలిగిస్తున్నారని సమాచారం,

# తెలుగు వైభవానికి ఏయూ కృషి

- విశాఖ విశ్వనగరం... గ్లోబల్ సిటీ.
- ఇది అన్ స్టాపబుల్. ఎవరూ ఆపలేరు
- సీఎం చంద్రబాబు

**జయభేరి, విశాఖపట్నం :**

ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ధి ఉత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ప్రసంగించారు. నేను ఎన్నో కార్యక్రమాలకు వెళ్లాను కానీ... యూనివర్సిటీలో మీ ఉత్సాహం చూస్తుంటే మీ ఆనందం ఆకాశాన్ని తాకుతోంది. విద్యార్థులు, పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలుపుతున్నాను. రెండు ప్రతిష్ఠాత్మక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నేను విశాఖ వచ్చాను. 100 ఏళ్ల ఏయూ పండుగ ఒక చరిత్ర. రేపు ప్రపంచంలో నెంబర్ 1 టెక్నాలజీ దిగ్గజం గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు మరో చరిత్ర అని అన్నారు. ఆర్థిక సంస్కరణలు వచ్చాక 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారంటే అది విశాఖ గొప్పతనం. గూగుల్ కంటే ముందుగానే ఏయూ ప్రపంచాన్ని విశాఖతో కనెక్ట్ చేసింది. 57 దేశాల విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారంటే రాష్ట్రానికి, దేశానికి




గర్వకారణం. విశాఖ విశ్వనగరం... గ్లోబల్ సిటీ. ఇది అన్ స్టాపబుల్. ఎవరూ ఆపలేరు. 100 ఏళ్ల చరిత్ర ఒక బ్రాండ్. రాష్ట్ర విభజన తర్వాత కేబినెట్ సమావేశం ఏయూలో నిర్వహించాం... అది ఏయూ ప్రత్యేకత. 3 యూనివర్సిటీలో

...మిగతాది 2 లో

# ఎమ్మెల్సీలుగా కోదండరామ్.. మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణం



**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 27 :**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో స్వల్ప మార్పులు చోటుచేసుకున్నాయి. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎంపికైన ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లు సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారిద్దరితో ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రివర్గ సహచరులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరై నూతన ఎమ్మెల్సీలకు అభినందనలు తెలిపారు. అంతకుముందు, ఆదివారం నాడు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు వీరి నియామకానికి సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది.

...మిగతాది 2 లో

# ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ఆమోదం

- ఏపీలో మరో భారీ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం
- రూ.21,500 కోట్లతో గ్రీన్ ఎనర్జీ కారిడార్
- 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లలో ప్రాజెక్టను పూర్తయ్యేలా..



2 లో

**జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 27 :**

ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు కేంద్రం ఆమోదం తెలిపింది.రూ.21,500 కోట్లతో కొత్త ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్ ఏర్పాటు చేయనున్నారు. 10 ఏళ్లలో ప్రాజెక్టు పూర్తి చేసేలా ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

మొదటిపేజీ తరువాయి

## తెలంగాణ భవన్‌లో కేసీఆర్ రణగర్జన

గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ జెండాను రెపరెపలాడించారు. 2004లో వ్యూహాత్మక పొత్తులతో తెలంగాణ అంశాన్ని రాష్ట్రపతి ప్రసంగంలో చేర్పించడం నుంచి, 2009లో ప్రాణాలకు తెగించి చేసిన ఆమరణ నిరాహార దీక్ష దాకా.. కేసీఆర్ చాణక్యం తెలంగాణ కలను నిజం చేసింది.

**పోరాటమే కాదు.. పాలనలోనూ మేటి**

2014లో స్వరాష్ట్ర స్వప్నం సాకారమయ్యాక, అధికారం చేపట్టిన బీఆర్ఎస్ తెలంగాణను అభివృద్ధి పథంలో అగ్రగామిగా నిలిపింది. చీకటి నుంచి వెలుగుల వైపు రాష్ట్రాన్ని నడిపించి విద్యుత్ కష్టాలను గట్టెక్కించి 24 గంటల కరెంట్ అందించిన ఘనత ఈ పార్టీదే. సాగునీటి విప్లవంతో కాళేశ్వరం వంటి బృహత్తర ప్రాజెక్టు, మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ ద్వారా ఎండిన భూముల్లో పచ్చదనం నింపింది. కల్యాణలక్ష్మి, రైతుబంధు, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ సంక్షేమాన్ని చేర్చి తన మార్క్ పాలనను చూపించింది. 200 రూపాయల పింఛన్‌ను 2,000కు పెంచి నిస్సహాయులకు భరోసా కల్పించింది గులాబీ జెండా.

**బూడిద నుంచి ఎగిసే ఫినిక్స్ పక్షిలా..**

రాజకీయాల్లో గెలుపోటములు సహజమే అయినా, 2023 ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పని అయిపోయిందని విమర్శించిన వారికి ఈ పార్టీ తన పోరాట పటిమతో సమాధానం చెబుతోంది. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా.. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు వంటి నాయకులు ప్రజాక్షేత్రంలో అలుపెరుగని పోరు సాగిస్తున్నారు. అక్రమాలను ప్రశ్నిస్తూ, సర్కార్ వైఫల్యాలను ఎండగడుతూ మళ్లీ ప్రజల్లోకి వెళ్తోంది. "బీఆర్ఎస్ ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు.. అది ఒక జాతి ఆత్మగౌరవ ప్రతీక" అని పార్టీ శ్రేణులు సగర్వంగా చాటుతున్నాయి. ఎత్తిన జెండాను దించకుండా పట్టుదల, నిబద్ధతతో ప్రయాణం చేసి ఎన్నో కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కొని గమ్యాన్ని ముద్దాడిన ఉద్యమ వీరుడు కేసీఆర్! దశాబ్దాల స్వరాష్ట్ర పోరాటాలను గమ్యానికి చేర్చిన తెలంగాణ అస్థిత్వం బీఆర్ఎస్. పార్టీ శ్రేణులకు భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు BRS కేటీఆర్ ఎమోషనల్ పోస్ట్.. నెత్తురు మండి ఒక జాతి ఎత్తిన జెండా... పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంటున్న పునరంకిత సందర్భం! స్వీయ రాజకీయ అస్తిత్వ పతాకం రెపరెపలాడుతూ... సిల్వర్ జూబ్లీ ముగింపు వేడుకను జరుపుకుంటున్న సన్నివేశం! 25 వసంతాల మైలురాయిని అధిగమించిన మహోజ్వల లాంగ్ మార్చ్! బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కాదు... ఒక విప్లవం! పార్టీ కార్యకర్తలకు, సోషల్ మీడియా వారియర్లకు, అభిమానులకు, నాయకులకు, ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. జై తెలంగాణ కేటీఆర్

**తెలంగాణ భవన్‌లో కేసీఆర్ రణగర్జన**

26వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామగ్రామాన గులాబీ జెండాలు రెపరెపలాడనున్నాయి. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరగనుంది. సుమారు 305 మంది కీలక నేతలు హాజరయ్యే ఈ సభలో.. రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించాల్సిన కార్యాచరణ, పార్లమెంట్ ఎన్నికల వ్యూహాలు మరియు ప్రజా సమస్యలపై పోరాడే దిశగా కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

## బీఆర్ఎస్ శవం

కుటుంబం అహంకారంతో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని, అందుకే ప్రజలు వారికి ఎన్నికల్లో గుండు సున్నా ఇచ్చి పంపించారని మండిపడ్డారు.బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం ఒక కుటుంబం కోసమే పనిచేస్తోందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ కుటుంబంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయని, ఇప్పుడు ఆ ఇంట్లో జరుగుతున్న పంపకాల పంచాయతీ వల్లే అనుబంధ సంస్థలు, కొత్త రాజకీయ సమీకరణలు పుట్టుకొస్తున్నాయని వ్యాఖ్యానించారు. వారసత్వ సంపద కోసం, అధికారం కోసం ఆ కుటుంబ సభ్యులే ఒకరిపై ఒకరు ఆధిపత్యం ప్రదర్శించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడే తన కొడుకు కేటీఆర్‌ను సీఎం చేయాలని ప్రయత్నించారని, ఇదంతా కేవలం వారి కుటుంబ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. చనిపోవాలని కోరుకుంటున్నట్లుగా కేసీఆర్ చేసిన విమర్శలను కూడా రేవంత్ రెడ్డి ఖండించారు. కేసీఆర్ నాకు రాజకీయ ప్రత్యర్థి మాత్రమే, శత్రువు కాదు. ఆయన ఆరోగ్యం బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నది నేనే. ఆయన్ని స్వయంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాను అని గుర్తుచేశారు. ఆయనకు చెడు జరగాలని కోరుకోవాల్సిన అవసరం తనకు లేదని, ఇప్పటికే తాను విజయం సాధించి అధికారంలో ఉన్నానని చెప్పారు. అయితే, కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన కుటుంబ సభ్యులే కోరుకుంటారేమో అని రేవంత్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా సాగిన బీఆర్ఎస్ పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని సీఎం పేర్కొన్నారు. పదేళ్ల అహంకార పూరిత పాలనకు జనం చరమగీతం పాడారని, ఇప్పుడు ఆ పార్టీని బతికించేందుకు ఎంత ప్రయత్నం చేసినా లాభం లేదని విశ్లేషించారు. రాజకీయంగా తమ పని అయిపోయిందని తెలిసే, ఇప్పుడు మనుగడ కోసం రకరకాల వేషాలు వేస్తున్నారని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మొత్తం మీద బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకమైందని ఆయన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి.

## తెలుగు వైభవానికి ఏయూ కృషి

రాష్ట్రంలో ఉన్నాయి... అన్నింటికీ ఏయూ దిక్సూచి, లీడర్. స్వాతంత్ర్య పోరాటం కంటే ముందే ఈ యూనివర్సిటీ వచ్చింది. జైపూర్ రాజ్ విక్రమ దేవ్, గజపతి రాజవంశం, పిఠాపురం రాజవంశం, బొబ్బిలి రాజులు ఈ యూనివర్సిటీ అభివృద్ధికి కృషి చేశారు. వారిని మనం స్మరించుకోవడం ధర్మం, బాధ్యత. కట్టమంచి రామలింగారెడ్డి ఏయూకు మొదటి వీసీగా చేసి బలమైన పునాది వేశారు. ఆయన కూడా చిత్తూరు జిల్లా వాసే... నేనూ చిత్తూరు జిల్లా నుంచి వచ్చి వందేళ్ల ఉత్సవంలో పాల్గొన్నానని అన్నారు. 2వ వీసీ సర్వేపల్లి రాధాకృష్ణ... దేశ రాష్ట్రపతి అయ్యారు. ఈ రోజు మన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తండ్రి సర్వేపల్లి అభిమాని. ఈయనకు రాధాకృష్ణన్ అని పేరు పెట్టారు. కేవలం చదువు చెప్పడమే కాదు... తెలుగు వైభవానికి ఏయూ కృషి చేస్తోంది. విద్య, సాహిత్య రంగాల్లో ప్రముఖులను కళా ప్రపూర్ణ అవార్డుతో అభినందిస్తున్నారు. ఎంతోమంది నాయకులను తయారు చేసిన గడ్డ ఏయూ. రాజకీయ ఉద్దండులు ఇక్కడ నుంచి వచ్చారు. వెంకయ్య నాయుడు ఏయూ నుంచే వచ్చారు. ప్రముఖ పారిశ్రామికవేత్తలు కూడా ఇక్కడి నుంచే వచ్చారు. ప్రపంచంలోని చాలా యూనివర్సిటీల్లో ప్రొఫెసర్లుగా చేస్తున్నారు. నాక్ ఏ ప్లస్ ప్లస్ సాధిస్తోంది. ఎన్ఐఆర్ఎఫ్ లో 41వ ర్యాంక్, పబ్లిక్ సెక్టార్ లో 5వ ర్యాంక్ లో ఉంది. యూనివర్సిటీలు నేషనల్ స్ట్రాటజిక్ అసెట్స్... వాటిని కాపాడుకోవాలి. అన్ని యూనివర్సిటీల్లో విద్యాశాఖామంత్రి, గవర్నర్ ప్రతిభ ఉన్నవారిని వీసీలుగా ఎంపిక చేస్తున్నారు... ముఖ్యమంత్రిగా వారిని అభినందిస్తున్నాను. రూ.64 కోట్ల విలువైన ప్రాజెక్టులను నేడు మనం ప్రారంభించుకున్నాం. ఏయూ ఐ ఫ్యాక్టరీ, నెట్ వర్స్ ల్యాబ్ నెట్వర్క్ సెంటర్ ప్రారంభించుకున్నాం. రూ.112 కోట్లతో 9 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసుకున్నాం. బాలురు, బాలికల హాస్టల్, కాన్వకేషన్ హాలు, వీసీ భవన్ కు శంకుస్థాపన చేసుకున్నాం. యూనివర్సిటీ ఆఫ్ ఫ్లోరిడా, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ట్రాఫికల్ మెట్రాలజీతో ఎంఓయూలు చేసుకున్నాం. నాకు 76 ఏళ్లయినా.. నేను 26 ఏళ్ల వ్యక్తిగానే ఆలోచిస్తాను. ఒకప్పుడు ఐటీతో ప్రారంభించాం... హైటెక్ సిటీ కట్టాం. నాలెడ్జ్ ఎకానమీకీ దోహదం చేశాం. నేడు డేటా సెంటర్, ఏఐ, క్వాంటం తీసుకొచ్చామని అన్నారు.

## తాడిపత్రిలో వైసీపీ కార్యకర్త దారుణహత్య

జయభేరి, తాడిపత్రి :

తాడిపత్రిలో వైకాపా కార్యకర్త అబ్దుల్ అలియాస్ బండాను దుండగులు నరికి చంపారు. తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డపాళ్యంలో ఘటన జరిగింది. ఇంటికి వెళ్తుండగా మాటువేసి గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసారు.

# మండే సూరీడు..!

> సూర్య భగవానుడు మండిపోతున్నాడు. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మూడు రోజుల క్రితం వరకు చల్లబడ్డ వాతావరణం.. ఒక్కసారిగా వేడెక్కింది. సోమవారం రాష్ట్రంలోనే నిర్మల్ మండలంలోని అక్కాపూర్ గ్రామంలో అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది.

వేసవి కాలం ముందే వచ్చేసింది. మార్చి నెల ఆరంభం నుంచే గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. మరో 2 నెలలు కష్టమేనని చెప్పింది. ప్రస్తుతం 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఇక మే నెలలో నలభై ఐదు డిగ్రీలు దాటే అవకాశముందని అంచనా వేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండల తీవ్రత ఎక్కువగానే ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈసారి రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. అనేక ప్రాంతాల్లో సాధారణం కంటే నాలుగైదు డిగ్రీలు అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక వాడగాల్పులు కూడా ప్రారంభమయ్యాయి. ఉదయం వేళ కొంత చల్లగాలులు వీస్తున్నా ఉదయం పది గంటల నుంచి మాత్రం వేడిగాలుల తీవ్రత ప్రారంభం అవుతుండటంతో వడదెబ్బ తగిలే అవకాశముందని వాతారణ శాఖ అధికారులు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మూల్యంచెల్లించుకోవాల్సి ఉంటుందని, ప్రాణాల మీదకు తెచ్చుకోవాల్సి వస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా అనేక వ్యాధులు సంక్రమించే అవకాశముందని, డీహైడ్రేషన్ కు లోను కాకుండా ప్రజలు తరచూ నీటిని తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు.తెలంగాణలోనూ హైదరాబాద్ నగరం ఉదయం పది గంటలకే వీధులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రధానంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారు ఇంటి నుంచి బయటకు రాకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. ప్రజలు ఇప్పటికే అనేక వ్యాధులు బారిన పడి ఆసుపత్రులలో చేరుతున్నారని వైద్యులు చెబుతున్నారు. తీవ్రమైన జ్వరంతో పాటు జలుబు, దగ్గు, ఒళ్లునొప్పుల వంటి వాటితో వస్తున్నారని, కొందరు జ్వరంతో స్పృహకోల్పోతున్నారని కూడా చెబుతున్నారు. ఎండల తీవ్రతకు వ్యాపారాలు దెబ్బతినడంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారు. ఆహార విషయాల్లో కూడా జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.ఢిల్లీ సహా ఉత్తర భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో ఈ వీకెండ్‌లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఢిల్లీలోని కొన్ని ఏరియాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెంటిగ్రేడ్ దాటాయి. ఎండల




తీవ్రత పెరగడంతో అధికారులు ఈ హెచ్చరికలు జారీ చేశారు.రాబోయే రెండు, మూడు రోజుల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్ సహా మధ్య, పశ్చిమ భారత్‌లోని కొన్ని రాష్ట్రాల్లో సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.వేసవికాలంలోని తీవ్రమైన ఎండలు ప్రాణాంతకంగా మారొచ్చు.

తీవ్రమైన వేడి వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవడమే కాకుండా ఒక్కోసారి ప్రాణాలకే ప్రమాదం కావచ్చు. ఉత్తర, మధ్య భారతంలో ఉష్ణోగ్రతలు వారాంతంలో మరో 23 డిగ్రీల సెంటిగ్రేడ్ పెరిగే అవకాశం ఉందని శుక్రవారం వాతావరణ శాఖ తెలిపింది.ప్రతికూల వాతావరణ పరిస్థితులను ఎదుర్కోవడానికి పాఠశాలలకు ఢిల్లీ విద్యా శాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. బహిరంగ ప్రదేశాల్లో క్లాస్‌లు నిర్వహించకూడదని, ఎండలో జరిగే స్కూల్ అసెంబ్లీలను తగ్గించాలని లేదా ఇండోర్‌లో నిర్వహించాలని సూచించింది. పిల్లలు నీళ్లు తాగాలని గుర్తు చేసేందుకు ప్రతి 4560 నిమిషాలకు ఒకసారి బెల్ మోగించాలని కూడా సూచించింది.2024లో భారత్ ఎదుర్కొన్న మూడింట ఒకవంతు వడగాల్పులకు వాతావరణ మార్పులే కారణమని ఆ ఏడాది మెడికల్ జర్నల్ లాన్సెట్ ప్రచురించిన ఒక రిపోర్టులో పేర్కొన్నారు .2024లో తీవ్రమైన ఎండల కారణంగా దాదాపు 247 బిలియన్ గంటల(24,700 కోట్ల గంటలు) పని సమయాన్ని కోల్పోయినట్లు, దానివల్ల 19,400 కోట్ల డాలర్ల ఆదాయం నష్టపోయినట్లు ఈ రిపోర్ట్ అంచనా వేసింది.ప్రధానంగా వ్యవసాయం, నిర్మాణరంగం వంటి సెక్టార్లు ప్రభావితమైనట్లు పేర్కొంది.ఎక్కువ సమయం పాటు తీవ్రమైన వేడికి గురవ్వడం వల్ల ఆరోగ్యంపై పలు దుష్ప్రభావాలు ఉంటాయని నిపుణులు అంటున్నారు.ఉష్ణోగ్రతలు పెరిగితే డీహైడ్రేషన్, వడదెబ్బ, గుండె సంబంధిత ఒత్తిడి, మరణం సంభవించే ప్రమాదం పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.ముఖ్యంగా పసిపిల్లలు, వృద్ధులు, ఆరుబయట పనిచేసే కార్మికుల్లో ఈ ముప్పు ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు.వేడి ఎక్కువగా ఉన్నప్పుడు నీరు ఎక్కువగా తాగాలి. కనీసం రోజుకు 3 నుంచి 4 లీటర్లు నీరు తాగాలి. కాకరకాయ, దోసకాయ, సొరకాయ వంటి వాటర్ రిచ్ కూరగాయలు డైట్లో చేర్చుకోవాలి. ఇవి శరీరాన్ని కూల్‌గా ఉంచుతాయి. నీటి శాతం ఎక్కువగా ఉండే వాటర్‌మెలన్, మస్క్‌మెలన్ కూడా తీసుకోవచ్చు. ఇవి మీకు ఫ్రెష్ ఫీల్ ఇస్తాయి. బొప్పాయిని కూడా వేసవిలో తీసుకుంటే మంచిది. ఇది జీర్ణ సమస్యలను దూరం చేసి.. శరీరాన్ని లైట్‌గా ఉండేలా చేస్తుంది. మజ్జిగ శరీరానికి చల్లదనం ఇచ్చి డీహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. నిమ్మరసం విటమిన్ Cతో పాటు ఎలక్ట్రోలైట్స్ అందిస్తుంది. కొబ్బరి నీరు నేచురల్ ఎలక్ట్రోలైట్ డ్రింక్ అవుతుంది. వెంటనే ఎనర్జీ అందిస్తుంది. వేసవిలో ఎక్కువ మసాలాలు ఉండేవి కాకుండా లైట్ ఫుడ్స్ తీసుకుంటే మంచిది. అవి సులభంగా జీర్ణమవుతాయి.ఎండలో బయటకు వెళ్లకపోవడమే మంచిది. కానీ బయటకు వెళ్లాల్సి వస్తే.. నీరు తీసుకెళ్లండి. ఎక్కువ సేపు ఎండలో ఉండొద్దు. లైట్, కాటన్ దుస్తులు వేసుకోండి. మధ్యాహ్నం 12 నుంచి 3 మధ్య బయటకు వెళ్లడం తగ్గించండి. అలాగే ఫుడ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోండి. ఇవి డీహైడ్రేషన్, అలసట వంటివి తగ్గిస్తాయి. ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా హెల్ప్ చేస్తాయి

## ఏపీలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌కు ఆమోదం

4 దశల్లో 1,200 సర్క్యూట్ కి.మీ.ల లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం మరో తీపికబురు చెప్పింది.. రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను (జీఈసీ)కు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. తాజాగా ఈ ప్రాజెక్టుకు కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. జీఈసీ ప్రాజెక్టును ఎన్ని దశల్లో పూర్తి చేయనున్నారనే వివరాలు పంపాలని ట్రాన్స్‌కోను కోరారు. ఆర్థిక ప్రణాళిక సిద్ధం చేసేందుకు వీలుగా ఈ వివరాలు అడిగారు. కేంద్రం ఈ ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రూ.6,450 కోట్లు గ్రాంటుగా అందించనుంది. మొత్తం రూ.21,500 కోట్లతో ట్రాన్స్‌కో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను ప్రతిపాదించారు. సోలార్ పవర్ 11వేల మెగావాట్లు, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల నుంచి 7,300 మెగావాట్ల విద్యుత్ సరఫరా కోసం నెట్‌వర్క్ విస్తరించేలా ప్లాన్ చేశారు. ట్రాన్స్‌కో గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను (జీఈసీ)ను నాలుగు దశల్లో పూర్తి చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ఒక్కో దశ పూర్తి చేయడానికి రెండేళ్ల చొప్పున సమయం పడుతుందని అంచనాలు వేస్తున్నారు. అందుకు తగిన విధంగా 8 ఏళ్ల నుంచి 10 ఏళ్లలో ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ ఎగుమతికి సంబంధించి దాదాపుగా 80798 మెగావాట్ల సోలార్, విండ్, పీఎస్పీ ప్రాజెక్టులకు అమనుతులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే దాదాపు 9,386 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేశారు.. 11,725 మెగావాట్ల పనులు కొనసాగుతున్నాయి. రాయలసీమ పరిధిలో ఎక్కువశాతం రెన్యూవల్ ప్రాజెక్టులు ఏర్పాటవుతుండటంతో.. అక్కడి నంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను కోస్తాతో పాటుగా ఉత్తరాంధ్ర జిల్లాలకు తరలించాల్సి ఉంటుంది. అలా విద్యుత్‌ను తరలించాలంటే నెట్‌వర్క్ అవసరం చాలా ఉంది. కొత్తగా రాయలసీమ నుంచి ఉత్తరాంధ్రకు 1200 సర్క్యూట్ కిలోమీటర్ల విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ట్రాన్స్‌మిషన్ నెట్‌వర్క్‌నూ విస్తరించనున్నారు. ట్రాన్స్‌కో ముందుగానే కొత్త ప్రాజెక్టుల్ని గుర్తించి నెట్‌వర్క్ విస్తరణ కోసం ప్లాన్ చేసింది. భవిష్యత్‌లో విద్యుత్ సరఫరాకు సంబంధించి నెట్‌వర్క్‌కు సమస్యలు లేకుండా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. విశాఖలో డేటా సెంటర్లతో పాటుగా పరిశ్రమలు వస్తుండంతో.. అక్కడికి విద్యుత్ సరఫరా చేయాలని నెట్‌వర్క్ చాలా ముఖ్యం అంటున్నారు.. అందుకే విస్తరణపై ఫోకస్ పెట్టారు. రాయలసీమలో ఉన్న సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల నుంచి విద్యుత్‌ను సెంట్రల్ నెటవర్క్‌కు అనుసంధానం చేయనున్నారు. అనంతరం 17 సబ్ స్టేషన్ల ద్వారా ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ఈ జీఈసీ ప్రాజెక్టులో భాగంగా కొత్తగా నాలుగు కొత్త సబ్ స్టేషన్లు (ఒక్కొక్కటి 400 కేవీ సామర్థ్యం) కూడా అందుబాటులోకి రానున్నాయి.

## ఎమ్మెల్సీలుగా కోదండరామ్..

**మైనార్టీల సంక్షేమమే నా లక్ష్యం: ఎమ్మెల్సీ అజారుద్దీన్**

ప్రమాణస్వీకారం అనంతరం మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రిమండలికి, టీపీసీసీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి అభివృద్ధి కోసం తాను మరింత నిబద్ధతతో కృషి చేస్తానన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా, మైనార్టీల సంక్షేమంపై ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి వల్లే తనకు ఈ అవకాశం లభించిందని పేర్కొన్నారు. జీవితంలో ఎదురయ్యే ఎత్తుపల్లాలను అధిగమిస్తూ ప్రజాసేవలో ముందుంటానని ఈ సందర్భంగా అజారుద్దీన్ స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కోదండరాం మాట్లాడుతూ.. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిలో తాను భాగమై, వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి, పీసీసీకి ధన్యవాదాలు తెలిపారు.

**అజారుద్దీన్ మంత్రి పదవి సేఫ్..**

తెలంగాణ రాజకీయాల్లో గత కొంతకాలంగా నెలకొన్న సందిగ్ధతకు ఎట్టకేలకు తెరపడింది. గవర్నర్ కోటా కింద పెండింగ్‌లో ఉన్న 2 ఎమ్మెల్సీ పదవుల నియామక ఫైల్‌పై గవర్నర్ శివ్‌ప్రతాప్ సంతకం చేయడంతో మంత్రి అజారుద్దీన్ పదవీ గండం నుంచి గట్టెక్కారు. గత ఏడాది ఆగస్టు 30న ప్రొఫెసర్ కోదండరాం, మహమ్మద్ అజారుద్దీన్‌లను ఎమ్మెల్సీలుగా నియమించాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం పంపిన ప్రతిపాదన అప్పటి నుండి రాజ్‌భవన్‌లో పెండింగ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. ఈ పరిణామం మంత్రి అజారుద్దీన్‌కు అత్యంత కీలకంగా మారింది. శాసనసభ లేదా శాసనమండలిలో సభ్యత్వం లేకుండానే ఆయనను రాష్ట్ర ప్రభుత్వం మంత్రిగా ప్రమాణం చేయించింది. నిబంధనల ప్రకారం 6 నెలల గడువులోగా ఏదైనా సభలో సభ్యుడిగా ఎన్నికవ్వాల్సి ఉండగా, ఆ గడువు ముగిసే సరిగ్గా కొన్ని రోజుల ముందు గవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవులకు ఆమోదం తెలపడం ప్రాధాన్యత సంతరించుకుంది. గవర్నర్ నిర్ణయంతో అటు ప్రభుత్వం, ఇటు అజారుద్దీన్ కు ఊరట లభించింది. దీంతో ఆయన మంత్రి పదవికి ఎదురైన సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి.

## తొలి దశలోనే 110 సీట్లు

ఏప్రిల్ 23వ తేదీన జరిగిన తొలి దశ పోలింగ్‌లోనే మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ఓటర్లు ఇంటికి పంపించారని, బీజేపీ ఇప్పటికే 110 స్థానాల్లో ఘనవిజయం సాధించిందని ధీమా వ్యక్తం చేశారు.

**గుండా రాజ్‌కు చరమగీతం..!**


బెంగాల్‌ను పట్టిపీడిస్తున్న 'గుండా రాజ్', 'సిండికేట్ రాజ్'లకు అంతం పలకడమే బీజేపీ లక్ష్యమని అమిత్ షా స్పష్టం చేశారు. "ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన భద్రత కల్పించింది. నిర్భయంగా వచ్చి ఓటు వేయండి" అని ఆయన పిలుపునిచ్చారు. అలాగే రాష్ట్రంలో అక్రమంగా తలదాచుకున్న చొరబాటుదారులను గుర్తించి, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సభ మధ్యలో భారీ వర్షం కురిసినప్పటికీ.. ప్రజలు కదలకుండా ఉండటం చూస్తుంటే బెంగాల్‌లో మార్పు తథ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

**పశువుల అక్రమ రవాణాపై 'స్పెషల్ స్క్వాడ్'**

నదియా జిల్లా రానాఘాట్‌లో జరిగిన మరో సభలో షా మాట్లాడుతూ.. మమత ప్రభుత్వ అండదండలతోనే సరిహద్దుల గుండా పశువుల అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోందని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఈ అక్రమ దందాను అడ్డుకోవడానికి ఒక ప్రత్యేక స్క్వాడ్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం తమ తొలి ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. అలాగే ఎన్నికల మేనిఫెస్టోలోని కీలక అంశాలను గుర్తుచేస్తూ.. అమిత్ షా ఓటర్లపై వరాల జల్లు కురిపించారు. నిరుద్యోగ యువతకు, మహిళలకు నెలకు రూ. 3,000 భృతి ఇస్తామన్నారు. రాష్ట్ర రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు పూర్తి ఉచిత ప్రయాణం అని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలు, బహుభార్యాత్వానికి స్వస్తి, ట్రిపుల్ తలాక్ నిషేధాన్ని కఠినంగా అమలు చేస్తామన్నారు.

## మరో భారీ అగ్ని ప్రమాదం

**అంబర్‌పేట్ మహీంద్రా షోరూంలో మంటలు**



జయభేరి, అంబర్‌పేట్ :

హైదరాబాద్‌లో మరో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అంబర్‌పేట్‌లో ఉన్న మహీంద్రా షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వారు రంగంలోకి దిగి మంటలు ఆర్పేందుకు ప్రయత్నాలు చేశారు. ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకుంది. ఈ ప్రమాదంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. గత కొన్ని రోజులుగా హైదరాబాద్ నగరంలో అగ్ని ప్రమాదాలు నగరవాసులను బెంబేలెత్తిస్తుండగా.. ఇవాళ మరో ఘోర ప్రమాదం జరిగింది. అంబర్‌పేట్ పరిధిలోని చేనెంబర్ జంక్షన్ వద్ద ఉన్న మహీంద్రా షోరూమ్‌లో మధ్యాహ్నం పూట ఒక్కసారిగా మంటలు భారీ ఎత్తున చెలరేగాయి. దీంతో షోరూంలో ఉన్న సిబ్బందితోపాటు.. స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురై.. అక్కడి నుంచి దూరంగా పారిపోయారు. మంటలు వేగంగా వ్యాపించడంతో.. మహీంద్రా షోరూమ్ నుంచి మంటలు భారీ ఎత్తున ఎగిసిపడటంతో పాటు ఆ ప్రాంతం మొత్తం దట్టంగా పొగ కమ్ముకుంది. ఆ అగ్ని ప్రమాద తీవ్రతను గమనించిన మహీంద్రా షోరూమ్ సిబ్బంది.. పక్కనే ఉన్న ప్రజలు.. భయం భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో షోరూమ్‌లో కార్లు, వాటి స్పేర్ పార్ట్స్, ఇతర విడిభాగాలు ఉండటంతో వేగంగా మంటలు విస్తరించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో వెంటనే షోరూం సిబ్బంది ఫైర్ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ క్రమంలోనే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేసేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. అదే సమయంలో ప్రమాద తీవ్రత అధికంగా ఉండటంతో.. పక్కనే ఉన్న ఇతర షాపులు, బిల్డింగ్‌లకు మంటలు వ్యాపించకుండా జాగ్రత్తలు చేపట్టారు. అయితే ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగింది అనడానికి కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే మహీంద్రా షోరూంలో షార్ట్ సర్క్యూట్ జరగడం వల్లే ఈ అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఈ అగ్ని ప్రమాద ఘటనలో ఎంత ఆస్తి నష్టం జరిగింది, ఎవరికైనా గాయాలు అయ్యాయా అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బీఆర్ఎస్ పాలనలో పెట్టిన కేసుల లెక్క తీద్దాం

- ఎవరు ఏమిటో నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు
- అభివృద్ధిని అడ్డుకుంటే సహించే ప్రసక్తే లేదు
- దేవరకద్ర విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

2014నుండి 2024వరకు (10ఏండ్లు)బి ఆర్ ఎస్ పాలనలో పెట్టిన కేసుల లెక్క తీద్దామని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఇటీవల నిర్వహించిన ప్రెస్ మీట్ లో చేసిన ఆరోపణలను ఖండిస్తూ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడారు.ఇంటిగ్రేటెడ్ స్కూల్ తరలించా లనడం సరైనది కాదన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తరలించాలని సంతకాల సేకరణ చేస్తున్న వారు కనీసం నన్ను సంప్రదించ లేదన్నారు.సంతకాల సేకరణ చేస్తున్నవారు సంప్రదిస్తే, ఆ స్కూల్ ప్రాధాన్యత, అక్కడ ఎందుకు నెల కొల్పు తున్నామో.. వివరించడానికి వీలు ఉండేది అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ఇథనాల్ కంపెనీ వల్ల సుమారు 26 గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆ కంపెనీ మూసి వేయించేందుకు ప్రయత్నం చేస్తే మేము దానికి సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. చిన్న చింతకుంట మండలం లో ఎక్కడ కూడా స్కూల్ కు అవసరమైన 25 ఎకరాల భూమి లేదన్నారు.కురుమూర్తి జాతర వద్ద ఉన్న స్థలం జాతర అవసరాలకు సరిపోదన్నారు.కురుమూర్తి స్వామి దేవాలయాన్ని యాదగిరిగుట్టలా అభివృద్ధి చేసే ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్న ప్రాంతంలో నాకు ఇంచు భూమి లేదు, స్థలం ఉన్నట్లు నిరూపిస్తే, మీకే చేస్తానని ఎమ్మెల్యే జిఎంఆర్ స్పష్టం చేశారు.నాకు ఉన్నదే ఐదు ఎకరాల భూమి, మీలాగా వందల ఎకరాల భూమి లేదన్నారు.ఇప్పటి వరకు ఎవర్ని కేసులు పెట్టి బెదిరించి పార్టీలోకి తీసుకోలేదు, ఆ అవసరం మాకు లేదన్నారు. అవును నేను న్యాయవాదిని, ఎక్కడా కూడా కేసులు పెట్టాలని ఎవరిపై జోక్యం చేసుకోలేదని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. పోలీసులకు ఏ సెక్షన్ లో పెట్టాలో.. చెప్పినట్లు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆ ఆరోపణలను రుజువు చేయాలన్నారు.నీ పదేళ్ల పాలనలో, మా పాలనలో నమోదైన కేసుల లెక్క తీద్దామన్నారు.

జూనియర్ కాలేజ్ మంజూరు చేయాలని కోరితే చిన్నచింతకుంట లో మా కార్యకర్తలపై కేసు పెట్టించారని ఎమ్మెల్యే ఆరోపించారు. పేరూరులో ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతుంటే అడ్డుకున్నందుకు, మా కార్యకర్తలపై ఉల్టా కేసులు పెట్టించిన ఘనత మీదన్నారు. కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామంలో పింఛన్లు అందరికీ ఇవ్వండి, క్రమ పద్ధతిలో ఇవ్వండి అని గ్రామపంచాయతీ కార్యాలయంలో శాంతియుతంగా కోరితే మా కార్యకర్తలపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించి 13 రోజులు జైలుకు పంపిన చరిత్ర మీదన్నారు. మీరు పెట్టిన ఇబ్బందులకు తట్టుకుని, మా కార్యకర్తలు కాంగ్రెస్ పక్షాన బలంగా నిలబడి, మా ప్రభుత్వాన్ని తీసుకువచ్చారన్నారు. మీలా మేము ఎన్నడూ అక్రమ కేసులు పెట్టలేదన్నారు. సంతోష్ రెడ్డిపై కేసులు పెట్టిందే మీరు, మీ ప్రభుత్వ హయాంలోనే అతనిపై 9 కేసులు నమోదు అయ్యా అన్నారు. నియోజకవర్గంలో ఇసుక దోపిడీ జరుగుతోందని మీరు అంటు న్న ఆరోపణలు అవాస్తవమన్నారు.

మా తమ్ముడిని అనవసరంగా టార్గెట్ చేస్తున్నారు, అతను ఆర్కిటెక్ గా తన వర్క్ లో చాలా బిజీగా ఉన్నాడు, రాజకీయాలకు మేము సేవ చేయడానికి వచ్చాం తప్ప దోచుకోవడానికి రాలేదు, నిస్వార్థంగా ప్రజలకు పనిచేయడానికి ఉన్నాం, దొంగ పనులు చేసి సంపాదించే అవసరం మాకు లేదన్నారు.నేను అన్నది ఎప్పుడు ఎన్నికలు పెట్టిన 50వేల మెజార్టీతో గెలుస్తా అన్నా, అంతేకానీ రాజీనామా చేయమంటే, చేయడానికి కాదన్నారు. దేవరకద్ర నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో మినిమం 10 ఏళ్ల వరకు ఎమ్మెల్యేగా ఉంటానని ఎమ్మెల్యే ధీమా వ్యక్తపరిచారు.హుందాతనం గురించి మాట్లాడుతున్నారు, మొదట తెలంగాణ భవన్ లో హుందాతనం మరిచి మాట్లాడింది ఎవరని ఎమ్మెల్యే ప్రశ్నించారు.ప్రతిపక్ష నాయకుడిగా దేవరకద్ర అభివృద్ధికి సంబంధించి సలహాలు, సూచనలు ఉంటే తప్పకుండా స్వీకరిస్తాం.. అంతేకానీ చేస్తున్న అభివృద్ధిని అడ్డుకుంటే, చేస్తున్న అభివృద్ధి విషయంలో అపోహలు, అసత్యాలు సృష్టిస్తే మాత్రం దేవరకద్ర ప్రజలే సరైన గుణపాఠం చెబుతారన్నారు.

దేవరకద్ర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యంగా ప్రణాళిక రచించుకుని ముందుకు పోతున్నానన్నారు.అందులో ముఖ్యంగా భవిష్యత్ లో యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి, వారికి మంచి భవిష్యత్తు అందించాలన్నదే నా తాపత్రయం, దానికోసం అనునిత్యం ప్రజలతోనే ఉంటూ పని చేస్తానని ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గంలోని ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపాలిటీ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మేడిపల్లి పరిధిలో వరుస చోరీలు...

- ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి దోపిడీ

**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా రెండు చోరీ ఘటనలు వెలుగుచూసి స్థానికులను ఆందోళనకు గురిచేశాయి. గుర్తు తెలియని దొంగలు ఇళ్ల తాళాలు పగులగొట్టి బంగారం, వెండి, నగదు, విలువైన వస్తువులను దోచుకెళ్లిన ఘటనలు నమోదయ్యాయి. మొదటి ఘటనలో చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న పల్సం కార్తీక్ కుమార్ (26) తన తల్లితో కలిసి ఏప్రిల్ 25న స్వగ్రామానికి వెళ్లగా, ఏప్రిల్ 26 ఉదయం పొరుగువారి ద్వారా ఇంటిలో చోరీ జరిగినట్లు సమాచారం అందింది. ఇంటికి చేరుకున్న అతను ప్రధాన తలుపు తాళాలు పగులగొట్టబడ్డాయని గమనించాడు. బెడ్‌రూమ్‌లోని బీరువా నుండి సుమారు 20 తులాల వెండి, 5 గ్రాముల బంగారు ఉంగరం, 43 అంగుళాల ఎంఐ టీవీ, నగదు రూ.18,000 దొంగిలించబడినట్లు గుర్తించారు. రెండో ఘటనలో పర్వతాపూర్‌లో నివసిస్తున్న ఆకుల మధుసూదన్ (41) ఏప్రిల్ 24న బంధువుల మరణ కార్యక్రమానికి వెళ్లి, ఏప్రిల్ 26న తిరిగి వచ్చాడు. ఇంటి వెనుక తలుపు పగులగొట్టబడి ఉండగా, లోపల సామగ్రి అస్తవ్యస్తంగా కనిపించింది. బెడ్‌రూమ్ అల్మారాలు తెరిచి, సుమారు 30 తులాల వెండి ఆభరణాలు దొంగిలించబడ్డాయి. ఈ రెండు ఘటనలపై బాధితులు ఫిర్యాదు చేయడంతో మేడిపల్లి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగలను గుర్తించి పట్టుకునేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రాంతంలో వరుస చోరీలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు.

## ఫ్యాబ్రిక్ షెడ్లో మంటలు

**సమయానికి స్పందించిన ఫైర్ సిబ్బంది**




**జయభేరి, మేడ్చల్ :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గాయత్రి నగర్లో గల సాయి సత్య ఫ్యాబ్రిక్ షెడ్లో అగ్నిప్రమాదం సంభవించింది. మంటలు ఒక్కసారిగా చెలరేగి షెడ్ను కమ్మేశాయి. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, ఒక ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో పెద్ద ప్రమాదం తప్పింది. దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ కార్యకర్తలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు, పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే జీఎంఆర్ స్వాగతం పలికారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 27 :**

తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాదాపురం సర్పంచ్ సీతరాజు, నాయకుడు భూక్య రవి నాయక్, గిద్దె కరుణాకర్, రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు పోగుల ఆంజనేయులు, హరినాయక్, శ్రీశైలం, వెంకట్ రెడ్డి, జాలిగామ కృష్ణ, బాలరాజు, విష్ణు, రమేష్, మహేష్, సాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.




## పిల్లలకు ఆధార్ కార్డులు అందజేత

**జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 27 :**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో గల ఆదరణ చైల్డ్ కేర్ ఇన్స్ట్ షన్ లో ఉన్న పిల్లలందరికీ జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు ఆధార్ కార్డులు, బ్యాంక్ ఎకౌంటు, ఇన్కమ్ సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్మన్ జయశ్రీ ,సిడిపిఓ స్వరాజ్యం, బిఆర్ బి కోఆర్డినేటర్ అనంతలక్ష్మి యశోద, నజీమ్ మునిషా, సిహెచ్ఎల్ కోఆర్డినేటర్, ఆదరణ సిసిఐ యాజమాన్యం, పిల్లలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వం - కంఠం శిరీష కృష్ణారెడ్డి



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 27:**

ప్రజా పాలనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్ లు అన్నారు. మున్సిపల్ పరిధిలోని యాడారం గ్రామంలో చిటుకుల ఆండాలు ముత్యంరెడ్డి లకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, కౌన్సిలర్లు వనజ అశోక్ రెడ్డి, సామల జశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూమిరెడ్డి నవీన్ రెడ్డి, మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షుడు గిర్మాపూర్ నర్సింగరావు గౌడ్, నాయకులు అబ్బగౌని భాస్కర్ గౌడ్, కొమ్ము వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యపానం, మాదకద్రవ్యాలు జీవితం పై ప్రభావం చూపుతాయి

- ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్
- లక్ష్మీ పల్లి లో ఘనంగా ముగిసిన ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం




**జయభేరి, దేవరకద్ర :**

పాలమూరు యూనివర్సిటీ పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో నిర్వహించిన 7 రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం లక్ష్మీపల్లిలో సోమవారం ఘనంగా ముగిసింది. గ్రామాభివృద్ధి, సామాజిక చైతన్యం, సేవాభావం పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరం ఏడవ రోజు నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు, గ్రామ ప్రజలకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం అత్యంత అవసరమని స్పష్టం చేశారు. మద్యపానం, మాదక ద్రవ్యాలు వంటి అలవాట్లు వ్యక్తి జీవితాన్ని మాత్రమే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న బాల్యవివాహాలు, వరకట్న వ్యవస్థ, మూఢనమ్మకాలు, పర్యావరణ కాలుష్యం, నిరక్షరాస్యత వంటి సమస్యలను తొలగించడంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. యువత సమాజ సమస్యలపై అవగాహన పెంచుకొని ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ముందుండాలని సూచించారు.విద్యార్థులు కేవలం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడానికే కాకుండా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆయన సూచించారు. చదువు ఉద్యోగానికి మాత్రమే కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, మంచి సంస్కారాల పెంపుకు, బాధ్యతాయుత జీవన విధానానికి దోహదపడుతుందని తెలిపారు.

నాయకత్వ లక్షణాలు, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలు ఇలాంటి శిబిరాల ద్వారా అభివృద్ధి చెందుతాయని వివరించారు. సెమిస్టర్ పరీక్షలు సమీపంలో ఉన్నప్పటికీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, అవసరాలను గుర్తించడం, వాటిపై సమగ్ర నివేదిక రూపొందించడం అభినందనీయమని ఉపకులపతి ప్రశంసించారు. ఈ నివేదిక భవిష్యత్తులో గ్రామాభివృద్ధికి మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని తెలిపారు.శిబిరం సందర్భంగా వాలంటీర్లు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత కార్యక్రమాలు, చెట్ల నాటకం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన, ప్లాస్టిక్ నిషేధ ప్రచారం, మాదకద్రవ్యాల వినియోగంపై హెచ్చరికలు, బాల్యవివాహాలు మరియు వరకట్నంపై చైతన్య కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామ ప్రజల ఆర్థిక, సామాజిక పరిస్థితులను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్-1 వాలంటీర్లు రూపొందించిన ఇంటింటి సర్వే సమగ్ర నివేదికను ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ గారు గ్రామ సర్పంచ్ లక్ష్మీ ఆంజనేయులు, ఉపసర్పంచ్ కవితలకు అందజేశారు. గ్రామ అభివృద్ధికి ఈ నివేదిక ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీ ఆంజనేయులు మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామ ప్రజలకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారని, వారి సేవలు అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. రవి కుమార్, వార్డు మెంబర్ రాములు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్
- వికలాంగులకు స్కూటీలు, ట్రై సైకిల్స్ పంపిణీ

**జయభేరి, దేవరకద్ర :**



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజక వర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. గ్రామాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం వికలాంగులకు స్కూటీలు, ట్రై సైకిల్స్ లను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రసంగించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో పోషణ ట్రాకర్ యాప్ ద్వారా గర్భిణీలు, బాలింతలు, పిల్లల వివరాలను సరైన సమయంలో అప్డేట్ చేయడానికి, పౌష్టికాహార పర్యవేక్షణను మెరుగుపరచడానికి వీలుగా దేవరకద్ర, చిన్నచింతకుంట మండలాల అంగన్వాడి వర్కర్లకు ఆధునిక 5జి స్మార్ట్ ఫోన్లను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు.





## యాదగిరీశుని సన్నిధిలో ఏపి సిఎం సతీమణి

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 27 :**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి దేవి సోమవారం దర్శించుకున్నారు. సోమవారం యాదగిరిగుట్టకు వచ్చిన భువనేశ్వరి స్వామి అమ్మ వార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు వేదాశీర్వచనం చేయగా, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్ స్వామి వారి లడ్డు ప్రసాదం, జ్ఞాపిక ఆమెకు అందజేశారు. యాదగిరిగుట్ట కు వచ్చిన భువనేశ్వరిని స్థానిక టిడిపి నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. భువనేశ్వరిని కలిసిన వారిలో టిడిపి ఆలేరు నియోజకవర్గం ఇంచార్జి రేగు బాల నరసయ్య,టిడిపి పట్టణ, మండల పార్టీ అధ్యక్షుడు మచ్చ నరసింహ గౌడ్,చిత్తర్ల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 27:**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్టలో పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులకు సీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది వార్డు కౌన్సిలర్ పేరబోయిన సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరే శ్రీధర్ గౌడ్, కల్వకొలను సతీష్ బట్, అంకం నరసింహ, బూడిద సురేందర్, కొన్యాల నరసింహారెడ్డి, గ్యాద పాక క్రాంతి, దండ్ల బాను, కరుణాకర్, మోతే నరసింహ, సిహెచ్ చిరంజీవి, మిట్ట వెంకటేష్ గౌడ్, సర్దార్, పబ్బాల సాయి, చందు, ఆకుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కౌన్సిలర్ రూప్ల నాయక్



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండలో 16 వ వార్డు వెంకటేశ్వర థియేటర్ వెనక ఎన్నికలలో తాను గెలిస్తే కాలనీ ప్రజలకు నేటికీ ఇబ్బంది లేకుండా బోరు వేయిస్తానని చెప్పి ఈరోజు బోర్ వేయించిన 16 వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ కాలనీ ప్రజలు కౌన్సిలర్ రూప్ల నాయక్ ను శాలువాలతో సన్మానించి అభినందించినారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, నీల రవికుమార్, స్థానిక కౌన్సిలర్లు కేతావత్ రుప్లా నాయక్, పులిజాల జానీ, పొట్ట మధు వేముల రాజు, ముత్యాల రవి,గాజుల రాజేష్, జనీబాబ, ఇలియాస్ పటేల్,మకాం చంద్రమౌళి,బురాన్, జమీర్ బాబా, మడెం రాములు, శ్రీధర్, కేతావత్ నాగు, నాగార్జున, గుండాల వెంకట్, వెంకటయ్య, శ్రీధర్ కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన పై ఎన్యూమరేటర్లకు శిక్షణ



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 27 :**

అలియాబాద్ లోని ఉన్నత పాఠశాలలో జనగణనపై ఎన్యూమరేటర్లకు, సూపర్ వైజర్ లకు 3 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ మే 11 నుండి జూన్ 9 వరకు మొదటి విడత జనగణన చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా ఎన్యుమేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని సూచించారు. అదేవిధంగా జనగణన లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు తిరుమలేశ్, ఫీల్డ్ ట్రైనర్స్ రవీంద్ర చారి, యాదగిరి, మహేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నృసింహ జయంత్యోత్సవాలు

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 27 :**



శ్రీ పంచ నారసింహ క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారు భక్తజనులకు కాళీయమర్ధనుడిగా దర్శనమిచ్చారు. యాదగిరిగుట్టలో జరుగుతున్న నృసింహ జయంత్యోత్సవాలు సోమవారం రెండో రోజుకు చేరుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి అలంకార సేవను ఆలయ పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం యాగశాలలో ద్వార తోరన పూజ, మూర్తి కుంభారాధన, చతుఃస్థానార్చన, లక్ష్మీ నృసింహ సుదర్శన, గరుడ, మూలమంత్ర హోమాలు,నిత్య పూర్ణాహుతిని అర్చకులు, వేదపండితులు, రుత్వికులు, ఆలయ అర్చకులు వేదోక్తంగా నిర్వహించారు. సాయంత్రం కాళీయమర్ధన అలంకారంలో శ్రీలక్ష్మీ నృసింహుడు ఆలయ మాఢా వీధుల్లో విహరిస్తూ భక్తజనులకు దర్శనమిచ్చాడు. సేవ అనంతరం నిత్యహవనం,లక్ష్మీ నృసింహ సుదర్శన,మూలమంత్ర హోమాలు,నిత్య పూర్ణాహుతిని శాస్త్రోక్తంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల దర్శనార్థం వచ్చిన భక్తులకు నృసింహ జయంత్యోత్సవాల విశిష్టతను అర్చకులు వివరించారు. ఉత్సవాల్లో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మామూర్తి, యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్‌తో పాటు ఆలయ అధికారులు, సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

**అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

నృసింహ జయంత్యోత్సవాల్లో భాగంగా యాదాద్రి ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. రాయగిరికి చెందిన శ్రీలలితా భక్త భజన మండలి, శ్రీరామభక్త భజన మండలి, సద్గురు వారణాసి భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం,కనకదుర్గ నృత్య విభావరి, మయూరి నాట్య కళాక్షేత్రం కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

**ఉత్సవాల్లో నేడు..**

శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి నృసింహ జయంత్యోత్సవాలలో భాగంగా నేడు ఉదయం ద్వారతోరణ పూజ, మూర్తి కుంభారాధన, చతుస్థానార్చన, లక్ష్మీనృసింహ సుదర్శన, గరుడడ,మూలమంత్ర హోమాలు,నిత్య పూర్ణాహుతి, సాయంత్రం గరుడవాహనంపై స్వామి వారు విహరించనున్నారు.

**పాతగుట్టలో...**

యాదగిరిగుట్ట ఆలయ అనుబంధ ఆలయమైన పాతగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నృసింహ జయంత్యోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం స్వస్తివాచనంతో ప్రారంభమైన ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విష్వక్సేన పూజ, వాసుదేవ పుణ్యాహవచనం, రక్షాబంధనం, ఋత్విక్‌వరణం నిర్వహించారు. సాయంత్రం మృత్యంగ్రహణం, అంకురార్పణ, హవనంను శాస్త్రోక్తంగా నిర్వహించారు.

## హిందువులంతా ఐకమత్యంగా ఉండాలి

- పర మతాల కుట్రలను తిప్పి కొట్టాలి
- లవ్ జిహాద్ పై హిందువులు అప్రమత్తంగా ఉండాలి
- మతమార్పిడులు జరగకుండా చూసుకోవాలి
- శ్రీశ్రీశ్రీ విశోక తీర్థ స్వామి



**జయభేరి, కొండమల్లేపల్లి :**

కొండమల్లేపల్లి పట్టణంలో ఆదివారం రాత్రి నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి వారిని పాలకేంద్రం నుండి సాగర్ రోడ్డులోని మార్కెట్ యార్డ్ వరకు భాజ భజంత్రీలు కోలాట చప్పుళ్లతో స్వామి వారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. హిందువుల ఐక్యమత్యం కోసమే హిందూ సమ్మేళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని హిందువులంతా ఐక్యంగా ఉండాలని ప్రముఖ గీతాయఘ్ను కేంద్రం మెట్పల్లి జగిత్యాల జిల్లాకు చెందిన శ్రీ శ్రీ విశోక తీర్థ స్వామి అన్నారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలోని మార్కెట్ యార్డులో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారతదేశ వ్యాప్తంగా హిందువుల ఐక్యత కోసం హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం హిందువులపై అన్య మతస్తులు అనేక కుట్రలను చేస్తున్నారని వాటిని తిప్పికొట్టాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్లోని ప్రముఖ దేవాలయం శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జంతువులను కొవ్వును కలపడం ఎంత దుర్మార్గమైన చర్యనో ఆలోచించాలన్నారు. మన హిందూ దేవాలయాలలో దేవతామూర్తులపై మలమూత్ర విసర్జనలు చేయడం ఇటువంటి వారిపై చర్యలను తీసుకోకపోవడం బాధాకరమన్నారు. లవ్ జిహాద్ మాయలో పడి హిందూ అమ్మాయిల జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక హిందూ కుటుంబం పై అన్య మతస్తులు దాడికి దిగినా, అన్యాయం చేసిన మనకెందుకులే అని ఊరుకుంటే రేపు నీకు కూడా జరిగే అవకాశం ఉంటుందని అందరూ ఐకమత్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి గంటా తిరుమల్ జి,ఈటకాల సింధూర, రామావత్ నాగేశ్వరరావు, చిత్తరంజన్ రెడ్డి, హిందూ సమ్మేళన సమితి గౌరవ అధ్యక్షులు బొడిగ సాంబశివ గౌడ్, అధ్యక్షులు ఏరుకొండ రాము, ప్రధాన కార్యదర్శి దాచేపల్లి నరేందర్,నీల విజయ్, రాచమల్ల నరసింహ, నీల లక్ష్మయ్య, వింజమూరి చంద్రమౌళి, నూతన గడ్డి ఈశ్వర్, బత్తుల పరమేశ్వర్, కూన భానుచందర్, గంట శ్రీను, కర్నాటి శ్రీనివాస్, కర్నాటి స్వప్న, గుమ్మడవల్లి గీత, నాగార్జున రెడ్డి, బూదరాజు భరత్, బోడా అశోక్,జాగటి ముత్యం, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


**జయభేరి, దేవరకొండ :**



సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని 16వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ జెండాను రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పుట్టడం వల్లే ఇవాళ దశాబ్దాల తెలంగాణ కల సాకారమైంది. తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో, స్వయంపాలనలో ఎంతో సంతోషంగా ముందుకు సాగుతున్నారు అని ఆయన తెలిపారు.కేసీఆర్ లేకపోతే బీఆర్ఎస్ పార్టీ లేదు. అసలు బీఆర్ఎస్ పార్టీ అనేది లేకపోతే ఇవాళ ఈ తెలంగాణ రాష్ట్రమే లేదు అని ఆయన తెలిపారు. ఇవాళ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నా, 33 జిల్లాలుగా పరిపాలన సాగుతుందన్నా, మన సిద్దిపేట జిల్లా ఏర్పడిందన్నా అదంతా కేసీఆర్ కృషే అని ఆయన గుర్తు చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఇవాళ తెలంగాణ ప్రజల్లో ఒక గొప్ప ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. నాటి ఉద్యమ చైతన్యాన్ని రగిల్చింది అని ఆయన అన్నారు.తెలంగాణ సాధన కోసం నాలుగు కోట్ల ప్రజలను ఒక్క తాటి మీదకు తెచ్చి, ఉద్యమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకుపోయిన మహానాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకుంటున్న ఈ శుభ సందర్భంగా ఉద్యమకారులకు, బీఆర్ఎస్ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు, రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక సిల్వర్ జూబ్లీ శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించింది 25 ఏండ్లు పూర్తి అయ్యాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసి పదవి బాధ్యతలను చేపట్టిన ఉద్యమనాయకుడు, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ప్రజారంజాక పాలన అందించారని అన్నారు.అనేక ప్రజాసంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేశారని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని విమర్శించారు. రేవంత్ సర్కార్ పాలనతో ప్రజలు విసుగు చెందారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలంతా మళ్ళీ కేసీఆర్ పాలన కోసమే ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో గెలుపొంది బీఆర్ఎస్ మళ్ళీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేతావత్ బిల్యా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, నీల రవికుమార్,స్థానిక కౌన్సిలర్ కేతావత్ రుప్లా నాయక్, వేముల రాజు, పొట్ట మధు, ముత్యాల రవి,గాజుల రాజేష్, జనీబాబ, ఇలియాస్ పటేల్,మకాం చంద్రమౌళి,బురాన్, జమీర్ బాబా, మడెం రాములు, శ్రీధర్, కేతావత్ నాగు,నాగార్జున, గుండాల వెంకట్, వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జయభేరి, మేడ్చల్ :**



భారత రాష్ట్ర సమితి పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి డివిజన్ లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటంతో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరిందన్నారు. అధికార గర్వంతో ఉన్న ఆనాటి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచి రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసిఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమైంది. 10 ఏళ్లల్లో బీఆర్ఎస్ సర్కార్ ఎన్నో సమస్యల్ని పరిష్కరించి రాష్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి, అప్పం గారి జగన్ రెడ్డి, గోమారం శ్రీనివాస్ రెడ్డి, సందీప్ రెడ్డి, గౌడవెల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రాజు, హరి, గుండ్ల పోచంపల్లి మాజీ మున్సిపాలిటీ కౌన్సిలర్లు అమరం జైపాల్ రెడ్డి, బేరి బాలరాజ్, అమరం హిమంత్ రెడ్డి, చింత పెంటయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు బట్టికాడి దేవేందర్ ముదిరాజ్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ బండారి శ్రీనివాస్, నాయకులు జనార్ధన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాము యాదవ్, నర్సింగ్ యాదవ్, దొడ్ల మధు, రమేష్, ప్రధాన కార్యదర్శి సొంగారి సత్తిరెడ్డి, డప్పు మహేష్, షేక్ ఇర్ఫాన్, యాదగిరి, సుంకు రమేష్, శ్రీనివాస్, బండారి రాజు, విద్యాసాగర్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## సమాజానికి సేవ చేయాలనే లక్ష్యం

- ఎంబిబిఎస్ పట్టా అందుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య - అనిత దంపతుల పుత్రిక అరుంధతి
- ఎంబిబిఎస్ పట్టా అందుకున్న యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి-భరత్ గౌడ్ పుత్రిక మనీషా

**జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 27:**

ప్రముఖ విద్యా సంస్థ కామినేని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీలో సోమవారం ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యఅనిత దంపతుల ప్రథమ పుత్రిక బీర్ల అరుంధతి, అలాగే యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్ పర్సన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ దంపతుల పుత్రిక గుండ్లపల్లి మనీషా గౌడ్ ఎంబీబీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాలలో ఘనంగా పట్టాభిషేకం వేడుకలు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అతిథులు పాల్గొని విద్యార్థుల కృషిని అభినందించారు. బీర్ల అరుంధతి, గుండ్లపల్లి మనీషా గౌడ్ తమ విద్యాభ్యాసంలో చూపిన పట్టుదల కృషి అంకితభావం ద్వారా ఎంబీబీఎస్ పట్టాలను అందుకున్నారు. వారికి పట్టా ప్రదానం చేసిన సందర్భంగా వేదికపై గౌరవ అతిథుల చేతుల మీదుగా సర్టిఫికేట్ లు ప్రధానం చేశారు. ఈ సందర్భంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ బీర్ల అరుంధతిని, గుండ్లపల్లి మనిషా అభినందనలతో ముంచెత్తారు. వైద్య విద్య పూర్తి చేయడం ద్వారా సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు బీర్ల అరుంధతి, గుండ్లపల్లి మనిషా గౌడ్ తెలిపారు. భవిష్యత్తులో మంచి డాక్టర్లుగా ప్రజలకు సేవలందించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.




## తాడిపత్రిలో వైసీపీ కార్యకర్త దారుణహత్య

**జయభేరి, తాడిపత్రి :**

తాడిపత్రిలో వైకాపా కార్యకర్త అబ్దుల్ అలియాస్ బండాను దుండగులు నరికి చంపారు. తాడిపత్రి పట్టణంలోని ఏటిగడ్డ పాళ్యంలో ఘటన జరిగింది. ఇంటికి వెళ్తుండగా మాటువేసి గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసారు.

# రాష్ట్రాన్ని కదిలించిన ఫర్టిలైజర్ డీలర్ల బందు

- రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలైజర్ దుకాణాల బంద్ విజయవంతం
- స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న డీలర్లు
- బైక్ ర్యాలీ నిర్వహించిన వ్యాపారులు



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 27:**

తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్ల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఫర్టిలైజర్ దుకాణాల బంద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఆల్ ఇండియా ఆగ్రో ఇన్‌పుట్ డీలర్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు నాగూర్ల వెంకటేశ్వర్లు ఆదేశానుసారం హనుమకొండ జిల్లా పరకాల మండల ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల పట్టణం, పరిసర గ్రామాలకు చెందిన ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ వ్యాపారులు స్వర్ణ గార్డెన్‌లో సమావేశమైనారు. షాపు యజమానులు, గుమాస్తాలు, అలాగే కంపెనీల ప్రతినిధులు కలిపి సుమారు 100మందికి పైగా ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పరకాల పట్టణంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహిస్తూ "జై జవాన్ – జై కిసాన్" అనే నినాదాలతో సీతారాంపురం గ్రామ శివారు నుండి పరకాల బస్ డిపో వరకు ర్యాలీ నిర్వహించారు.

**వ్యాపారులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని బందును విజయవంతం**

ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, ఫర్టిలైజర్స్ డీలర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని, అలాగే ఫర్టిలైజర్ కంపెనీలు డీలర్లకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫర్టిలైజర్ పేష్టిసిడ్స్ సీడ్స్ వెల్ఫేర్ అధ్యక్షులు గందె వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి వాడికారి శివాజీ, కోశాధికారి ఎర్ర లక్ష్మణ్ సూర్యదేవర సదానందం, పరకాల ప్రాంతానికి చెందిన ఫర్టిలైజర్ వ్యాపారులు పాల్గొన్నారు.



## సీఎం చంద్రబాబుకి స్వాగతం పలికిన ఎమ్మెల్యే పంచకర్ల

**జయభేరి, పరవాడ:**

ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలలో పాల్గొనడానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షుడు, పెందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఆంధ్ర యూనివర్సిటీ హెలిపాడ్ వద్ద మర్యాద పూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు.



## అలియాబాద్ మున్సిపల్ అభివృద్ధే లక్ష్యం

- మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి
- పలు వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 27 :**

అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ ప్రజల అవసరాలను తీర్చుతామని అలియాబాద్ మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 10, 11 వార్డుల్లో మున్సిపల్ నిధులు 10 లక్షల రూపాయలతో చేపట్టనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు వారు శంకుస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో భాగంగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్, అలియాబాద్ మున్సిపల్ అధ్యక్షుడు తుంకి రమేష్, కౌన్సిలర్లు సామల జశ్వంత్ రెడ్డి, వనజా రెడ్డి, ఏ ఈ ఈ సన షాహిన్, వార్డు సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**




దేవరకొండలో 18వ వార్డ్ BRS ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ కార్యక్రమంలో నాలుగు కోట్ల గొంతులను ఏకం చేసి విప్లవ శంఖం మోగించిన ధిక్కార వేదిక, సమైక్య సంకెళ్లను తెంచి స్వరాష్ట్ర కాంక్షను సాకారం చేసిన యుద్ధ గీతిక, పదేళ్ల పాలనతో ఉద్యమ తెలంగాణను ఉజ్వల తెలంగాణగా తీర్చిదిద్దిన అభివృద్ధి పతాక, తెలంగాణ జాతి ఆత్మగౌరవ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గులాబీ దీపిక, ప్రజల విశ్వాసానికి ప్రతీక, ప్రజా ఉద్యమ పతాక.. భారత రాష్ట్ర సమితి 26 వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు.
పాపపు పాలనలో ప్రజల జీవితాలు నలిగిపోతున్న వేళ, ప్రజల గుండెల్లో మార్మోగుతున్నది ఒక్కటే నినాదం.. సంక్షేమం అడుగంటి, అభివృద్ధి నిలిచిపోయి, అరాచకం తాండవం చేస్తున్న కాలంలో వినిపిస్తున్నది ఒక్కటే ఆవాజ్.. రేవంత్ పోవాలి... కేసీఆర్ రావాలి.
ఉద్యమంలోనైనా, అధికారంలోనైనా, ప్రతిపక్షంలోనైనా ఎప్పుడూ ప్రజల పక్షానే నిలబడి, తెలంగాణను కంటికి రెప్పలా కాపాడుకున్న పార్టీ మన బీఆర్ఎస్ పార్టీ.
పోరాటాల పునాది మీద పుట్టి, ప్రజల విశ్వాసంతో ఎదిగి, ప్రతి గుండెలో నాటుకుపోయిన గులాబీ శక్తి మన బీఆర్ఎస్ పార్టీ. గులాబీ జెండా సగర్వంగా ఎగిరే రోజు ఎంతో దూరంలో లేదు, నిలిచిపోయిన తెలంగాణ ప్రగతి రథం మళ్లీ పరుగులు తీసే రోజు ఎంతో దూరంలో లేదు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన కౌన్సిలర్ విరమోని అంజి గౌడ్. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు TVN REDDY నాయకులు కేతావత్ బిలియా నాయక్, నేనావత్ కిషన్ నాయక్, బి ఆర్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, కౌన్సిలర్లు పొట్ట మురళి, పులిజాల జానీ, పొట్ట మధు, మాకం చంద్ర మౌళి(సీఎం), లక్ష్మణ్, 18 వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి




**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 27 :**

ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట సంజీవని లాంటిదని మేడ్చల్ జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. శామీర్ పేట డివిజన్ పరిధిలోని దేవరాయాంజాల్ కు చెందిన తుర్కపల్లి నాగరాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద 60 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. కాగా ఈ చెక్కును జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి బాధితునికి అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం సహాయనిధి అనేది పేదప్రజల ఆశాజ్యోతి అని, పేర్కొన్నారు. అనారోగ్యం కారణంగా చికిత్స పొందిన నిరుపేదలు దానికి సంబంధించిన రసీదులు సమర్పిస్తే సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందించేలా కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ తిరుపతి శంకర్ గౌడ్, సీతారామ స్వామి ఆలయ మాజీ చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిన్నింటి ధర్మారెడ్డి, నాయకులు మిర్యాల్ కర్ సాయికుమార్, నానిగళ్ళ శ్రీనివాస్, దాసరి గోవిండ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- అలియాబాద్ మున్సిపల్ 7వ వార్డులో బోర్ ప్రెస్సింగ్ పనులు ప్రారంభం



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 27 :**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గాను ప్రజా ప్రతినిధులు తీసుకుంటున్న చర్యలతో ప్రజల్లో సంతోషం వ్యక్తం అవుతోంది. ఇందులో భాగంగానే అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో కౌన్సిలర్ గాదె వెంకటేశ్ తన సొంత నిధులతో బోర్ ప్లషింగ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ బోర్ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాబోవు రోజుల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం మార్గం చూపుతామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. అయితే ఈ బోర్ ప్రెస్సింగ్ పనులు పనులు పూర్తవడంతో నీటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఈ నిర్ణయం తీసుకున్న కౌన్సిలర్ గాదె వెంకటేష్ ను స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండల్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చింకు సంతోష్ రెడ్డి, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇంధన నిల్వలు సమృద్ధి ప్రజలు ఆందోళన చెందవద్దు

- జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రకటన

**జయభేరి, అనకాపల్లి :**




అనకాపల్లి జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా సక్రమంగా ఉందని, ఎటువంటి కొరత లేదని, జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, ఐఏఎస్, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.
జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ సమన్వయంతో చేపడుతున్న ముందస్తు చర్యలు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్ శాఖలతో కూడిన ప్రత్యేక బృందాలు జిల్లావ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంక్‌లను నిరంతరం తనిఖీ చేస్తున్నాయి. బంక్‌లలో ఉన్న నిల్వలు, విక్రయాల తీరును క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు.
ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇంధనాన్ని నిల్వ ఉంచినా, కృత్రిమ కొరత సృష్టించినా లేదా బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడినా వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులను ఆదేశించారు. అక్రమాలకు పాల్పడే బంక్ నిర్వాహకులపై లైసెన్సుల రద్దుతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు.
సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు ఆందోళన చెందవద్దు. తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసే వారిపై సైబర్ క్రైమ్ నిఘా ఉందని అన్నారు.
జిల్లాలో ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిగా అందుబాటులో ఉందని ప్రజలు తమ అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని అన్నారు. పెట్రోల్ బంక్‌ల వద్ద ఇబ్బందులు ఎదురైనా లేదా ఎవరైనా బ్లాక్‌లో విక్రయిస్తున్నట్లు తెలిసినా వెంటనే డయల్ 100/112 కు సమాచారం అందించాలని తెలిపారు.

## ఘనంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జన్మదిన వేడుకలు

- అనాథ పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బీజేపీ నేతలు



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 27 :**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు జన్మదిన వేడుకలను అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొరివి కృష్ణ ముదిరాజ్, ఎస్టీ మోర్చ అధ్యక్షుడు భీమా నాయక్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్రరావు పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారు తెలిపారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బాగయ్య, మామిల్ల అశోక్, జీవీకే యాదవ్, ఎల్లు వరప్రసాద్ రెడ్డి, మండల బిజెపి ఉపాధ్యక్షులు నీరుడి అశోక్ కుమార్, గౌరారం రమేష్, మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, సి ఎచ్ . వెంకటేష్, మహిళ నాయకురాలు గోదా మంజుల యాదవ్, బూత్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

- కాంగ్రెస్‌పై చల్లా ధర్మారెడ్డి ఘాటు విమర్శలు

**జయభేరి, పరకాల, ఏప్రిల్ 27:**



పరకాల పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలను ఉద్దేశించి ఉత్సాహభరితంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టిన గులాబీ జెండా నేడు తెలంగాణ అభివృద్ధికి ప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ పట్ల నిబద్ధత, ఐక్యత ఉంటే బిఆర్ఎస్ మరింత శక్తివంత మవుతుందని స్పష్టం చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ ఆయన, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రైతులకు పూర్తి స్థాయిలో మద్దతు లేకపోవడం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనలో నిర్లక్ష్యం, సంక్షేమ పథకాల అమలులో జాప్యం వంటి అంశాలు ప్రభుత్వ వైఫల్యాలకు నిదర్శనమని అన్నారు. ధరల పెరుగుదల, ప్రజలపై పెరుగుతున్న ఆర్థిక భారం, పరిపాలనలో అయోమయం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఇదే పరిస్థితి కొనసాగితే ప్రజలు తగిన గుణపాఠం నేర్పుతారని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై మరింత ఉత్సాహంగా పోరాటం చేస్తుందని, ప్రతి కార్యకర్త ప్రజల మధ్య ఉండి పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధుకు పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నందిగామలో నో డీజిల్.. నో స్టాక్




**జయభేరి, నందగామ :**

నందిగామ లో డీజిల్ దొరక పోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రికమండేషన్ ఉంటే బంక్ సిబ్బంది డిజిల్ ఇస్తున్నారని ఆరోపించారు. రికమండేషన్ ఉన్న ఫుల్ ట్యాంక్ అవ్వదని అంటున్నారని అన్నారు. కృత్రిమ కొరత సృష్టిస్తున్న ఆరోపించారు. డీజిల్ ధరలు పెరుగుతాయన్న ఊహాగానాలతో లోడ్ ఉన్నా సరే డీజిల్ కొట్టడం లేదంటున్నారు వాహనదారులు..తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు బంక్ ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ



**జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 27 :**

పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. అనంతరం మేడ్చల్ జిల్లా బిఆర్ ఎస్ వి కో ఆర్డినేటర్లు రామచెర్ల నర్సింగ్, చాప భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్ బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బకాయిలు పెండింగ్ లో ఉండడం వల్ల ఎంతో మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని, లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ వి నాయకులు యశ్వంత్, పవన్ ముదిరాజ్, సూర్య తేజ గౌడ్, రవి కిరణ్, ప్రవీణ్ నాయక్, రాజేష్, మనీషా, సాయి ముదిరాజ్, సోహైల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# లాయర్ పాత్రలో కాజల్



కాజల్ అగర్వాల్ లాయర్ పాత్రలో నటిస్తున్న చిత్రం 'ది ఇండియా స్టోరీ'. చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సాగర్ బి షిండే నిర్మిస్తున్నారు. జూలై 24న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకురానుంది. పంటసాగులో పురుగు మందుల వినియోగం, పెస్టిసైడ్స్ కంపెనీల కుంభకోణాల నేపథ్యంలో రైతు సమస్యల్ని, సమకాలీన అంశాల్ని చర్చిస్తూ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వ్యవస్థలోని అవినీతిపై పోరాడే న్యాయవాదిగా కాజల్ అగర్వాల్ కనిపించనుంది. రసాయనాల దుర్వినియోగం కేవలం పర్యావరణ సమస్య కాదని, అది మానవ సంక్షోభానికి దారితీస్తుందని, ఈ సినిమా ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించబోతున్నామని నిర్మాత సాగర్ బి షిండే తెలిపారు. నిజాయితీగా చేసిన ప్రయత్నమిదని, సందేశంతో పాటు వినోదాత్మక అంశాలుంటాయని దర్శకుడు చేతన్ డీకే చెప్పారు. ఈ చిత్రంలో కథానాయకుడిగా శ్రేయస్ తల్పడే నటిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నది.



## ఓల్డ్ మ్యాన్ – యంగ్ గర్ల్ కాన్సెప్ట్‌తో..

'బంగారం లాంటి టీమ్ ఈ సినిమాకు పనిచేశారు. ఓల్డ్ మ్యాన్ - యంగ్ గర్ల్ కాన్సెప్ట్‌తో ఆకట్టుకునే థ్రిల్లర్‌గా ఈ సినిమాను రూపొందించారు' అని నటుడు జగపతిబాబు అన్నారు. ఆయన, లయ, హృతికా శ్రీనివాస్ ప్రధాన పాత్రలు పోషించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'వదలా'. ఆకెళ్ల వి.కృష్ణ దర్శకుడు. కిశోర్ నాయుడు చిరుమామిళ్ల, తమ్మారెడ్డి భరద్వాజ్ నిర్మాతలు. త్వరలో విడుదల కానున్నది. సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన టీజర్ లాంచ్ ఈవెంట్‌లో జగపతిబాబు మాట్లాడారు. టీజర్ చూశాక సినిమాను వెంటనే చూడాలనిపిస్తున్నదని, జగపతిబాబుతో కలిసి పనిచేయడం ఆనందంగా ఉందని నటి లయ చెప్పారు. 'జగపతిబాబు, తమ్మారెడ్డి భరద్వాజ్, చోటా కె.నాయుడు, నిర్మాత కిశోర్ ఈ సినిమాకు నాలుగు స్తంభాలు. వారు లేకపోతే సినిమా లేదు. పేరుకు నేను దర్శకుడ్నయినా, వారు చెప్పిన మార్పులే సినిమాను మరోస్థాయికి తీసుకెళ్లాయి' అని దర్శకుడు ఆకెళ్ల వి.కృష్ణ తెలిపారు.

## దసరా కానుకగా వందో సినిమా?



అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున తన సినీ ప్రయాణంలో కీలకమైన మైలురాయిని చేరారు. ఆయన నూరవ చిత్రం 'కింగ్ 100' (వర్కింగ్ టైటిల్)ని దసరాకి విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది. అసాధారణ స్థాయికి ఎదిగిన ఓ సాధారణ వ్యక్తి జీవన ప్రయాణమే ఈ సినిమా అని ఇన్‌సైడ్ టాక్. ఇందులో నాగార్జున పాతికేళ్ల యువకుడిగా, అరవై ఏళ్ల వృద్ధునిగా కనిపించబోతున్నారు. ఈ రెండూగాక, మరో గెటప్‌లో కూడా నాగ్ కనిపిస్తారని తెలుస్తున్నది. దీనికోసం డీ ఏజింగ్ టెక్నాలజీని ఉపయోగించారు. దర్శకుడు రా.కార్తీక్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రం షూటింగ్ జూన్ నాటికి పూర్తవుతుందట. మరోవైపు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా జరుగుతున్నాయి. ఇదిలావుంటే.. జూన్ చివరివారంలో కల్యాణ్‌కృష్ణ సినిమా షూటింగ్‌లోకి ఎంట్రీ ఇస్తారు నాగ్. ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని నాగార్జున సన్నాహాలు చేస్తున్నారు. మొత్తంగా రాబోతున్న దసరా, సంక్రాంతి పండుగలను టార్గెట్ చేశారు నాగార్జున.



## వచ్చే ఏడాది దర్శకత్వం!

'గాయపడ్డ సింహం' చిత్రంలో తాను అతిథి పాత్రలో కనిపిస్తానని, హీరో తరుణ్‌భాస్కర్‌తో ఓ రొమాంటిక్ ట్రాక్ కూడా ఉంటుందని, వ్లాగర్‌గా తన పాత్ర కావాల్సినంత వినోదాన్ని పంచుతుందని చెప్పింది ఫరియా అబ్దుల్లా. తరుణ్‌భాస్కర్ కథానాయకుడిగా కశ్యప్ శ్రీనివాస్ దర్శకత్వంలో రూపొందిన 'గాయపడ్డ సింహం' చిత్రం మే 1న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా సోమవారం ఫరియా అబ్దుల్లా విలేకరులతో సినిమా విశేషాలను పంచుకుంది. తన పాత్ర పేరు శాలిని అని, ఆద్యంతం వినోద ప్రధానంగా సాగుతుందని తెలిపింది. తరుణ్‌భాస్కర్ కామెడీ టైమింగ్ అద్భుతమని, ఆయన చిన్న ఎక్స్‌ప్రెషన్ కూడా నవ్వు తెప్పిస్తుందని, తమ మధ్య వచ్చే సన్నివేశాలు హిలేరియస్‌గా ఉంటాయని ఫరియా అబ్దులా పేర్కొన్నది. దర్శకత్వం చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నానని, ప్రస్తుతం కొన్ని కథల్ని సిద్ధం చేసే పనిలో బిజీగా ఉన్నానని, వచ్చే ఏడాది తప్పకుండా సినిమా డైరెక్షన్ చేస్తానని చెప్పింది. తదుపరి సినిమా వివరాలు తెలియజేస్తూ 'ప్రస్తుతం 'భగవంతుడు' 'సిగ్మా' చిత్రాల్లో నటిస్తున్నా. మరో రెండు సినిమాలు త్వరలో ప్రారంభమవుతాయి. సత్యదేవ్‌తో ఓ సినిమా ఉంటుంది' అని చెప్పింది.

## సూర్యతోపాటు థియేటర్లలోకి విజయ్..
### జననాయగన్ రిలీజ్ డేట్ ఫిక్సయినట్టేనా..?







కోలీవుడ్ స్టార్ యాక్టర్ దళపతి విజయ్ కాంపౌండ్‌నుంచి రాబోతున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ జన నాయగన్. కార్తీ (ఖాకీ) ఫేం హెచ్ వినోథ్ దర్శకత్వం వహిస్తున్న తెలుగులో ప్రజల నాయకుడు టైటిల్‌తో విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం జనవరి 9నే ఈ మూవీ వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్‌గా విడుదల కావాల్సింది. కానీ సెన్సార్ బోర్డ్ సెన్సార్ సర్టిఫికెట్ జారీ చేయకపోవడంతో విడుదల డైలమాలో పడిపోయింది..

సినిమాలో కొన్ని సన్నివేశాలు మతపరమైన బావోద్వేగాలను దెబ్బతీసేలా ఉన్నాయని.. ఆర్మీ దళాలను సమస్యాత్మక కోణంలో చూపించారని సీబీఎఫ్‌సీ సెన్సార్ సర్టిఫికెట్‌ను జారీ చేయలేదు. ఈ మూవీ రివైజింగ్ కమిటీ ముందు స్క్రీనింగ్ అయిన తర్వాత రిలీజ్‌పై క్లారిటీ వచ్చే అవకాశమున్నట్టు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ మూవీ విడుదలపై నెలకొన్న సస్పెన్స్‌కు తెరపడినట్టేనన్న వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.

లేటెస్ట్ టాక్ ప్రకారం జననాయగన్‌ను మే 14న రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట మేకర్స్. మే 8వ తేదీని కూడా పరిశీలిస్తున్నట్టు వార్తలు వస్తున్నాయి. వీటిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదే రోజున సూర్య నటించిన కరుప్పు కూడా రాబోతుందని తెలిసిందే.

మొత్తానికి ఇదే నిజమైతే ఓ వైపు సూర్య, మరోవైపు విజయ్.. ఇద్దరు స్టార్ల మధ్య పోటీ ఎలా ఉండబోతుందన్నది ఆసక్తికరంగా మారింది.

సెన్సార్ షిప్ సమస్యల కారణంగా పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో జననాయగన్ ఓటీటీ డీల్‌ను రద్దు చేసుకుందంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి లైన్‌లో ఉండబోతున్న ఈ చిత్రానికి హెచ్ వినోథ్ దర్శకత్వం వహించాడు. పూజా హెగ్డే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మమితా బైజు కీ రోల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రకాష్ రాజ్, నరైన్, ప్రియమణి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314**. email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**